ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
చిత్తూరు
జిల్లా వార్తలు
మంగళవారం 6 ఫిబ్రవరి 2024

ఉరకలేస్తున్న టీడీపీ

శ్రేణుల పటిష్టమే లక్ష్యం ● నేడు జీడీనెల్లూరులో 'రా.. కదలిరా'కు చంద్రబాబు


హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న నాయకులు

చిత్తూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ దౌర్జన్యాలను, బెదిరింపులు, కేసులను ఎదుర్కొంటూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ మళ్లీ మహాశక్తిగా ఆవిర్భవిస్తోంది. ప్రజల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వంపై పెరుగుతున్న ఆగ్రహం, అసంతృప్తి తెలుగుదేశం శ్రేణులకు మరింత శక్తిని ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నేడు గంగాధరనెల్లూరులో చంద్రబాబునాయుడు బహిరంగ సభ జరగనుంది. ప్రజల సంక్షేమానికి హామీలూ, పార్టీ కార్యకర్తలకు భరోసా ఈ వేదిక మీదనుంచి చంద్రబాబు బలంగా ప్రకటిస్తారని భావిస్తున్నారు.

పోరాటయోధులుగా మారిన శ్రేణులు

జిల్లాలో మూడేళ్ల కిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నాయకుల దౌర్జన్యం, అధికారుల అండతో అక్రమంగా ఏకగ్రీవాలు, ప్రతిపక్షాలు నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడాలు.. ఇవన్నీ టీడీపీ శ్రేణులను కొంతకాలం నిస్తేజపరిచాయి. అయితే నారా లోకేశ్ కుప్పం నుంచీ మొదలుపెట్టిన పాదయాత్రకు అడుగడుగునా కల్పించిన ఆటంకాలు, పుంగనూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన సంఘటనలు టీడీపీలో ఆగ్రహాగ్ని రగిలించాయి. వందలాది కేసులు పెట్టినా, జైళ్లలో కార్యకర్తలను కుక్కినా జంకడం లేదు. ఎక్కడికక్కడ వైసీపీ అరాచకాలను నిలదీస్తున్నారు. పెద్దిరెడ్డి జాగీరులా మారిన పుంగనూరు నియోజకవర్గంలో ఇటీవల సంభవిస్తున్న పరిణామాలే ఇందుకు సాక్ష్యం. మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణులు ఎక్కువగా వేధింపులకు గురయ్యారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనే వెయ్యి మందికిపైగా నాయకులు, కార్యకర్తల మీద హత్యాయత్నం కేసులు పెట్టారు. ఈ దృష్ట్యా ఈ రెండు నియోజకవర్గాల్లో రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచకాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. సాధారణ ఎన్నికల్లో టీడీపీ క్యాడర్ పనిచేయకూడదనే కుట్రలో భాగంగానే కేసులు పెట్టారని అంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులను కింది స్థాయి నుంచి పటిష్టపరిచే పని అధినేత చేస్తారని చెబుతున్నారు. పెద్దిరెడ్డి మాయోపాయాలను దీటుగా ఎదుర్కొనే నాయకులను చంద్రబాబు సన్నద్ధం చేయాల్సిన అవసరం జిల్లాలో ఉందని ఆ పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఓటర్ల జాబితా తప్పులపై గురి

ఓటర్ల జాబితా తయారీలో వైసీపీ కుట్రను జిల్లా టీడీపీ నాయకులు ఎప్పటికప్పుడు గుర్తించారు. టీడీపీ సానుభూతిపరుల ఓటర్లను తొలగించి, వైసీపీ దొంగ ఓట్లను నమోదు చేసుకున్న ఘటనలున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో టీడీపీ నాయకులు వైసీపీ దొంగ ఓట్ల కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వచ్చారు. ఓటర్ల జాబితా తయారీలో జరుగుతున్న అక్రమాలను గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేస్తూ వచ్చారు. కుప్పంలో జాబితా అక్రమాల గురించి ఎమ్మెల్సీ కంచర్ల, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి, నగరిలోని అక్రమాల గురించి గాలి భానుప్రకాష్, పూతలపట్టులో పోలింగ్ కేంద్రాల సమస్యల గురించి మురళీమోహన్ ఎప్పటికప్పుడు సాక్ష్యాలతో అధికారులకు ఫిర్యాదు చేశారు.

జనసేనతో సమన్వయం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి, మదనపల్లె నియోజకవర్గాలు పొత్తులో భాగంగా జనసేనకు ఇస్తారనే ప్రచారం ఉన్నప్పటికీ, చిత్తూరు జిల్లాలో ఆ పరిస్థితి లేదు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ టీడీపీ అభ్యర్థులే పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో జనసేన నాయకులతో టీడీపీ సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. డీకే చైతన్య పార్టీలో చేరడంతో చిత్తూరులో జనసేన పేరు గట్టిగా వినిపిస్తోంది. జనసేనకు ఆయా నియోజకవర్గాల్లో బలమైన నాయకులు లేకున్నా, క్షేత్రస్థాయిలో క్యాడర్ ఉంది. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు జనసేన క్యాడర్‌తో సమన్వయం చేసుకుని వెళ్లాల్సి ఉంది. ఈ మేరకు కార్యకర్తలకు చంద్రబాబు దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

అందుకే జీడీనెల్లూరుకు..

కుప్పం, పలమనేరు, నగరి నియోజకవర్గాల్లో అభ్యర్థుల విషయంగా గత ఎన్నికల నుంచే క్లారిటీ ఉన్నా.. పూతలపట్టు, జీడీనెల్లూరు నియోజకవర్గాలకు గతేడాది జూన్‌లో అభ్యర్థులను ప్రకటించారు. కొత్త అభ్యర్థులను సపోర్ట్ చేసేందుకు గతేడాది ఆగస్టులో చంద్రబాబు వచ్చి బహిరంగ సభ నిర్వహించారు. ఇప్పుడు జీడీనెల్లూరుకు రా కదలిరా కార్యక్రమంలో భాగంగా మంగళవారం హాజరుకానున్నారు. టీడీపీ కీలకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నాయకులు వారం రోజులుగా శ్రమిస్తున్నారు. ఏర్పాట్లు పూర్తి చేశారు.

అభ్యర్థుల క్లారిటీ అవసరం..

పలమనేరు, నగరి అసెంబ్లీ స్థానాలు మినహా జిల్లాలో మిగిలిన అసెంబ్లీ, ఓ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థుల విషయంగా వైసీపీ క్లారిటీ ఇచ్చేసింది. దీంతో వారంతా క్షేత్రస్థాయిలో ప్రచారం ప్రారంభించేశారు. టీడీపీలోనూ చిత్తూరు అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పా మిగిలిన స్థానాల్లో స్పష్టత ఉంది. పుంగనూరు విషయంగా టీడీపీ అధిష్ఠానం పునరాలోచించే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చిత్తూరు అసెంబ్లీ స్థానానికీ ఐదుగురు ఆశావహులు బృందంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల విషయంలో టీడీపీ అధిష్ఠానం క్లారిటీ ఇస్తే మరింతగా సత్ఫలితాలు వస్తాయి.

సిద్ధమవుతున్న సభావేదిక



'రా.. కదలిరా' సభకు సర్వం సిద్ధం

● లక్ష నుంచి లక్షన్నర మంది హాజరవుతారని అంచనా
● ఏడు నియోజకవర్గాల నుంచీ పెద్దఎత్తున రానున్న శ్రేణులు

చిత్తూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): జీడీనెల్లూరు సమీపం రామానాయుడుపల్లెలో మంగళవారం మధ్యాహ్నం జరిగే 'రా.. కదలిరా' బహిరంగ సభకు సర్వం సిద్ధం చేశారు. సభా వేదిక, హెలిప్యాడ్‌ను సిద్ధం చేయగా, ప్రాంగణం ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనే ఈ సభకు సంబంధించి జిల్లా టీడీపీ నాయకులు వారం రోజులుగా ఇక్కడ ఏర్పాట్లను దగ్గరుండి పూర్తి చేశారు. సోమవారం నుంచే నాయకులు, కార్యకర్తల సందడితో సభాప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. మాజీ మంత్రి అమరనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్లమెంటు అధ్యక్షుడు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి థామస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు నాయుడు తదితరులు సోమవారం సభాప్రాంగణాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది, ఎవరి ఆధ్వర్యంలో సభకు హాజరవ్వాలనే ప్రణాళికను ఆయా ఇన్‌చార్జులు పూర్తి చేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్షన్నర మంది హాజరయ్యేలా ప్లాన్ చేసుకున్నారు. కనీసం లక్ష మందికి తగ్గకుండా వస్తారని భావిస్తున్నారు. జీడీనెల్లూరు నియోజకవర్గం నుంచి 40 వేల మంది, పూతలపట్టు, చిత్తూరు నుంచి 20 వేలు చొప్పున, పలమనేరు, చంద్రగిరి, నగరి నుంచి 10 వేలు చొప్పున, కుప్పం నుంచి 5 వేల మంది హాజరవుతారని నాయకుల అంచనా. లక్షన్నర మందికి అవసరమైన ఏర్పాట్లను సభా ప్రాంగణం వద్ద సిద్ధం చేశారు. ఇక్కడికి ఆయా నియోజకవర్గాల నుంచి హాజరయ్యేవారికి వారి మండల నాయకులు భోజనాలను ప్యాకింగ్ చేసి వాహనాల్లో అందించేలా చూసుకున్నారు. గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల వారీగా నాయకులకు శ్రేణుల్ని తరలించే బాధ్యతను అప్పగించారు.

చిత్తూరు నుంచి 4 వేల స్కూటర్లతో ర్యాలీ

చిత్తూరు నియోజకవర్గం నుంచి 4 వేల స్కూటర్లతో జీడీనెల్లూరు వరకు టీడీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించనున్నారు. అలాగే 80 బస్సులు, 150 ప్యాసింజర్ ఆటోలు, 80 సుమోలను సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు చిత్తూరు నగరం, గుడిపాల, చిత్తూరు మండలాల్లో స్థానిక నాయకులకు తరలింపు బాధ్యతల్ని అప్పగించారు. చిత్తూరు నియోజకవర్గ శ్రేణులకు నగర శివారు దాబా వద్ద భోజనాలను ఏర్పాటు చేశారు.

సభను విజయవంతం చేయండి

చిత్తూరు సిటీ: రా.. కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, నేతలు చంద్రప్రకాష్, కఠారి హేమలత, గురజాల జగన్మోహన్, సీఆర్ రాజన్, కాజూరు బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ దిశగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, వార్డు స్థాయి నాయకులందరూ కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఒంటి గంట నుంచే నేతల ప్రసంగాలు!

వెదురుకుప్పం: టీడీపీ చేపట్టిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో మంగళవారం మధ్యాహ్నం నుంచే జిల్లా నేతల ప్రసంగాలు మొదలయ్యే అవకాశాలున్నాయి. ఈ సభలో పాల్గొనేందుకు చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 3 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు. 4.30 గంటల వరకు జరిగే సభలో పాల్గొని తిరుగు ప్రయాణమవుతారు. ఈ క్రమంలో చంద్రబాబు వచ్చేలోగానే హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రముఖ నాయకులు ప్రసంగిస్తారు.

ఇప్పుడు గాంధీ వంతు..!

● వైసీపీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న దళిత నేతలు
● పెద్దిరెడ్డి ఆధిపత్య ధోరణిపై తీవ్రవిమర్శలు


రాజీనామా పత్రాన్ని మీడియాకు చూపుతున్న గాంధీ

చిత్తూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నుంచి మరో దళిత నాయకుడు బయటకు వచ్చారు. ఆ పార్టీలో దళితులకు గౌరవం లేదని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారంటూ నిరసన స్వరం వినిపించారు. వేపంజేరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు ఆర్.గాంధీ ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. మంగళవారం జీడీనెల్లూరులో జరగనున్న రా కదలిరా సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఎన్నికలు సమీపించే కొద్దీ వైసీపీలో దళిత నేతలు ఉక్కపోతకు గురవుతున్నారన్న విమర్శలున్నాయి. ఇప్పటికే సర్వేల పేరిట ఉమ్మడి జిల్లాలో పూతలపట్టు, సత్యవేడు ఎమ్మెల్యేలు ఎంఎస్‌బాబు, ఆదిమూలంకు సీటు నిరాకరించారు. చిత్తూరు, తిరుపతి ఎంపీ సీట్ల సహా జీడీనెల్లూరు ఎమ్మెల్యే స్థానానికి కూడా అభ్యర్థులను మార్చి మళ్లీ పాతవారినే ఉంచారు. ఇలా దళిత ప్రజాప్రతినిధులనే అటు ఇటు కదపడం, ఇన్‌చార్జులను మార్చడంపై ఆ వర్గంలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. దీనిపై తొలుత ఎంఎస్ బాబు తన అసమ్మతిని వ్యక్తపరచి.. ఆ తర్వాత వివరణ ఇచ్చుకున్నారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం తనకు జరిగిన అన్యాయం పట్ల సీఎం జగన్‌ను, పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆర్.గాంధీ వంతు వచ్చింది. ఈయన సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి పార్టీలో తనకు, దళితులకు జరుగుతున్న అవమానాల గురించి వివరించారు. 12 ఏళ్లుగా పార్టీలో ఉన్న తనకు జగన్ ఒక్కసారి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. దళితులను హీనంగా చూస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి ముందు చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప కూర్చునే పరిస్థితి కూడా లేదని వ్యాఖ్యానించారు.

ఎస్సీ, తమిళ ఓట్లపై ప్రభావం

1994లో వేపంజేరి నుంచి టీడీపీ అభ్యర్థిగా గాంధీ పోటీ చేసి 20 వేల ఓట్ల మెజార్టీతో కుతూహలమ్మ మీద గెలిచారు. 2004లో ఆయన భార్య డాక్టర్ చంద్రమ్మ, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత 2009లో జీడీనెల్లూరు నుంచి గాంధీ పోటీ చేశారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జీడీనెల్లూరు, పెనుమూరు, పూతలపట్టు, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలు ఉండేవి. ఇప్పటికీ ఆయన ఆయా మండలాల్లో ప్రభావితం చేయగలరు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన, తమిళియన్ కావడంతో చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎక్కువగా ఉన్న ఆ ఓట్లను కూడా ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. కాగా, చిత్తూరు లోక్‌సభ స్థానంలో టీడీపీ తరఫున ఆశావహుల్లో ఆర్ గాంధీ కూడా చేరినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ స్థానానికి పోటీ పెరిగింది.

మళ్లీ నారాయణస్వామేనా.. మాకొద్దు!

జీడీ నెల్లూరులో వైసీపీ నేతల ధిక్కార స్వరం


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న వైసీపీనేతలు

గంగాధరనెల్లూరు, ఫిబ్రవరి 5: గంగాధరనెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే టికెట్ మళ్లీ నారాయణస్వామికి కాకుండా కొత్తవారికి ఇవ్వాలంటూ గంగాధరనెల్లూరులో సోమవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి పెట్రోల్ బంకువద్ద గల వైఎస్సార్ విగ్రహానికి వీరంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధిక్కరిస్తున్నామని అనుకోవద్దంటూ సీఎం జగన్‌ను ఉద్దేశించి అంటూనే తమ డిమాండును ప్రకటించారు. సీడీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి మాట్లాడుతూ ఇక్కడ నారాయణస్వామి పోటీచేస్తే కంచుకోటగా భావించే స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. అబ్బూ సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నారాయణస్వామిని కలిసేందుకు పుత్తూరుకు నాలుగుసార్లు తాను వెళ్తే అనవసర మాటలతో తిప్పి పంపించడమే కాకుండా కేసుపెట్టి ఇరికిస్తానని బెదిరించారని ఆరోపించారు. నారాయణ స్వామికే టికెట్ ఇస్తే, ఆరు మండలాల్లోనూ వైసీపీలోని ఒకవర్గం పని చేస్తే మరో నాలుగువర్గాలు పనిచేయవని స్పష్టం చేశారు. వెజ్జుపల్లె మాజీ సర్పంచ్ నాయనరెడ్డి మాట్లాడుతూ ఆయనకే ఎమ్మెల్యే టికెట్ కొనసాగిస్తే తామెవరం పనిచేయమని, ఓటేసేందుకు సైతం వెళ్లమని ప్రకటించారు. రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి శివప్రకాష్‌రాజు, జిల్లా వైసీపీ ప్రధానకార్యదర్శి దయాసాగర్‌రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ మొదలి, డిప్యూటీ సీఎం సోదరి కుమారుడు రమేష్, పెనుమూరు జడ్పీటీసీ దొరస్వామిమండడి, కార్వేటినగరం ధనంజయరెడ్డి, బాలయ్యకొత్తూరు ప్రభాకర్ రెడ్డి, గోవిందరెడ్డి, దేవేంద్రరెడ్డి, పైనీ శేఖర్, మోహన్ ఆరు మండలాల నుంచి పలువురు వైసీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనుకూలవర్గం ధర్నా

నారాయణస్వామి అనుకూలవర్గం చిత్తూరు - పుత్తూరు రహదారిపై ధర్నా చేశారు. నారాయణస్వామి జిందాబాద్, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. నారాయణస్వామి వ్యతిరేకవర్గంతో అంతకు ముందు వీరు వాగ్వావాదానికి దిగారు. పోలీసులు కలగజేసుకుని సర్దిచెప్పారు. ఆర్‌టీకేల మండల అడ్వైజరీ కమిటీ చైర్మన్ బలరామిరెడ్డి, మండల వైస్ ఎంపీపీ హరిబాబు, నేతలు బట్టుజంగనపల్లె వెంకటేష్ రెడ్డి, మోహన్, జగన్, ఏసు, గిరిబాబు ఈ బృందంలో ఉన్నారు.


నారాయణస్వామికి అనుకూలంగా చిత్తూరు- పుత్తూరు రహదారిపై ధర్నా

11న నగరిలో షర్మిల రోడ్‌షో

నగరి, ఫిబ్రవరి 5: రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 11వ తేది సాయంత్రం నాలుగు గంటలకు నగరికి వస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు పట్టణ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏర్పాట్లపై చర్చించారు. ఓంశక్తి దేవాలయం నుంచి టవర్‌క్లాక్ వరకు రోడ్‌షో నిర్వహించి అనంతరం బహిరంగసభలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎంఎన్ ఢిల్లీ, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, దేశయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బాబు, పీసీసీ సభ్యుడు నటరాజ మొదలియార్ పాల్గొన్నారు.


అడవిలో లభ్యమైన వన్యప్రాణి కళేబరం - విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఆవు

అడవిలో వన్యమృగాల వేట

● దుప్పి, కణిత, పశువుల కళేబరాలు లభ్యం
● వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మూడు ఆవుల మృతితో వెలుగులోకి

కల్లూరు, ఫిబ్రవరి 5: వన్యప్రాణుల కోసం అడవిలో వేట సాగిస్తున్నారు. వేటగాళ్లు పన్నిన కరెంటు తీగల ఉచ్చుకు తగిలి దుప్పి, కణిత తదితరాలు ఇటీవల మృతి చెందాయి. తాజాగా సోమవారం అడవిలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మూడు ఆవులు మృతి చెందాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో పరిశీలించగా వన్యప్రాణుల కళేబరాలు కనిపించాయి. దీంతో పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి సమీపంలోని గుండాలమ్మ ఆలయానికి ఉత్తరం దిక్కులోని అటవీప్రాంతంలో సాగుతున్న వన్యమృగాల వేట వెలుగు చూసింది. ఈ పరిణామంతో అటవీశాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు.

అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన గోటూరి కుమారస్వామిరెడ్డికి ఎల్లంకివారిపల్లి సమీపంలోని పొలంలో ఏర్పాటుచేసిన పశువుల దొడ్డిలో సుమారు 150 పశువులు ఉన్నాయి. ఈ పశువులు ఐదు రోజుల కిందట మేతకోసం అటవీప్రాంతంలోకి వెళ్లాయి. సాయంత్రానికి పశువుల్లోని మూడు తిరిగి దొడ్డిలోకి రాలేదు. దీంతో ఐదు రోజులుగా అటవీప్రాంతంలో పశువులకోసం గాలిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం అటవీప్రాంతంలో అమర్చిన విద్యుత్ తీగలు బాధిత రైతు కుమారస్వామిరెడ్డికి కనిపించాయి. సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు విద్యుత్ తీగలు అమర్చి.. సమీపంలోని 11 కేవీ విద్యుత్ లైనుకు కనెక్షన్ ఇచ్చినట్లు గుర్తించారు. ఈ విద్యుత్ తీగలు తగిలి మృతిచెందిన ఆవులు కనిపించాయి. వీటికి సమీపంలో దుప్పి, కణిత కళేబరాలు, ఎలుగుబంటు వెంట్రుకలు ఉన్నాయి. దీనిపై మంగళంపేట అటవీశాఖ ఎఫ్‌బీవో నిఖిల్‌కు సమాచారం అందించారు. అడవిలో విద్యుత్‌తీగలు తగిలి మృతి చెందిన పశువులు సూటివని రైతు ఆవేదన చెందారు. పశువుల మృతికి కారకులైన వేటగాళ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

వేటగాళ్లపై చర్యలు తప్పవు

ఎల్లంకివారిపల్లి సమీప అటవీప్రాంతంలో వన్యప్రాణుల మృతికి కారణమైన వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తూర్పు అటవీవిభాగం ఎఫ్ఆర్‌వో థామస్‌కుమార్ తెలిపారు. వన్యప్రాణులు మృతి చెందిన సంఘటన ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. వేటగాళ్లను గుర్తించి కేసు నమోదు చేస్తామన్నారు.



శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి
పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ పులివర్తి నాని
చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ డా॥ వి.ఎం.థామస్
గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ గాలి భానుప్రకాష్
నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ కలికిరి మురళీ మోహన్
పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి
స్వాగతం - సుస్వాగతం
శ్రీ గురజాల చెన్నకేశవులు నాయుడు
5 కోట్లు ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ
తెలుగు దేశం పార్టీ హామీలు ఇస్తున్న పథకాలు
మహాశక్తి
మహాశక్తి కింద 'తల్లికి వందనం' పథకం
• 18 ఏళ్ళు నిండిన స్త్రీకి "ఆడబిడ్డనిధి" కింద నెలకు రూ. 1,500లు
• 'తల్లికి వందనం' పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ. 15,000లు
• "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
• "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టిక్కెట్టులేని ప్రయాణం
అన్నదాత పథకం
ద్వారా ఏడాదికి రూ. 20,000
ఆర్థిక సహాయం
పేదలను సంపన్నులను చేసే P4 విధానంలో కనీసం రెట్టింపు ఆదాయం
బలహీనవర్గాల అండ
తెలుగుదేశం జెండా
బీసీలకు రక్షణ చట్టం
• 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా బీసీలకు రక్షణ చట్టం
• టీడీపీ అధికారంలోకి రాగానే చట్టానికి శ్రీకారం
• చంద్రన్న పాలన వస్తేనే బీసీలకు న్యాయం
నిరుద్యోగ యువతకు
యువగళం క్రింద
5 ఏళ్లలో 20 లక్షల
ఉద్యోగాలు
ప్రతి నిరుద్యోగికి యువగళం
నిధి కింది నెలకు రూ.3000 లు
"ఇంటింటికీ మంచి నీరు"
పథకం కింద ప్రతి ఇంటికీ
కులాయి కనెక్షన్...
తెలుగుదేశం పార్టీ
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
JANASENA SYMBOL
GLASS TUMBLER
రా కదలి రా!
ఆంధ్రప్రదేశ్ ఎదురుచూస్తోంది..
మరలా మీ శోభ కోసం..
మీ రాక కోసం..
రాష్ట్ర రాజధాని కోసం...
యువత భవిష్యత్ కోసం..
రైతన్న రాజ్యంకోసం..
మహిళా సాధికారత కోసం..
నేటితరం చిన్నారుల కోసం..
ఆడబిడ్డల ధన, ప్రాణ రక్షణ కోసం..
నేటితరం అభివృద్ధి కోసం..
సకల కుల జనుల సంక్షేమం కోసం..
అందుకే శుభసూచకమైన..
ఈ పసుపును మరలా స్వాగతిద్దాం...
మన అన్న నందమూరి తారక రాముని
ఆశీస్సులతో ముందడుగు వేద్దాం..
నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా మార్చుకుందాం..
యువనేత నారా లోకేష్ గారి వెంట కదం తొక్కుతూ..
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కోసం..
అనుక్షణం తపిద్దాం.. అభివృద్ధిని కాంక్షిద్దాం..
బహిరంగ సభ
6.02.2024 తేది మంగళవారం మ॥ 3.00 గం॥లకు
గంగాధరనెల్లూరు నందు జరుగు బహిరంగ సభకు
విచ్చేయుచున్న నవ్యాంధ్ర భవిష్యత్ దార్శినికుడు
సుదీర్ఘ రాజకీయ ప్రస్థాన దురంధరుడు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,
అతిరథ మహారథులకు, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు
స్వాగతం - సుస్వాగతం
గురజాల జగన్ మోహన్
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చిత్తూరు నియోజకవర్గం

నెల్లిమంద వద్ద జంట ఏనుగుల సంచారం



సోమల, ఫిబ్రవరి 5: సోమల మండలం నెల్లిమంద సమీప పొలాల వద్ద ఆదివారం రాత్రి జంట ఏనుగులు సంచరించడంతో ప్రజలు భయాందోళన చెందారు. నెల్లిమంద పసలకుంట పరిధిలోని పీఎం. చంద్రశేఖర్ నాయుడు మామిడి తోటలో సంచరించి డ్రిప్ పరికరాలు, మామిడి కొమ్మలు విరిశాయి. బాషాసాహెబ్, బషీర్‌కు చెందిన వరి పొలాల్లో తిరగాడి తొక్కివేశాయి. శనివారం తమ్మినాయనపల్లె నుంచి అన్నమయ్య జిల్లా బాలేపల్లె వైపు వెళ్లిన జంట ఏనుగులు మళ్లీ దారి మళ్లి నెల్లిమంద వైపు రావడంతో రైతులు భయపడుతున్నారు. పలువురు రైతులు టమోటా, వరి నాట్లు వేసి పొలాల వద్ద అడవిపందుల కోసం రాత్రి జాగరణలు చేస్తున్నారు.

యూటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ



సోమల, ఫిబ్రవరి 5: యూటీఎఫ్-2024 క్యాలెండర్‌ను రాష్ట్ర కౌన్సిలర్ జీసీకే ప్రసాద్ ఎమ్మార్సీ కార్యాలయం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గ సభ్యులు ఐకమత్యంగా ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాటం కొనసాగించాలన్నారు. అనంతరం ఎంఈవో శివరత్నమ్మ డైరీలను సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు పగడాల లక్ష్మీపతి, కార్యదర్శి ఎస్వీ రమణ, హరి, చెంచులయ్య, సుజాత, సురేశ్, రమణయ్య, సురేంద్ర, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పాముగానిపల్లె క్రీడాకారులు



వి.కోట, ఫిబ్రవరి 5: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా చిత్తూరులో జరిగిన ఖోఖో పురుషుల విభాగంలో పాముగానిపల్లె క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే మహిళల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచా రు. జిల్లాలో గెలిచిన జట్టు ఈ నెల 8న విశాఖలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులకు వచ్చిన ధ్రువపత్రాలు, జ్ఞాపికలను పాఠశాలలో ప్రదర్శించి, ప్రతిభ కనబరచిన వారిని సర్పంచ్ సుభారెడ్డి, హెచ్ఎం రవీంద్రరెడ్డి, పీఈటీ సురేష్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

వాలీబాల్ విజేతలకు బహుమతులు



కుప్పం, ఫిబ్రవరి 5: కుప్పం మాడ్రన్ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ మెమోరియల్ వాలీ బాల్ ఓపెన్ టు ఆల్ టోర్న మెంటు విజేతలకు టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ చేతుల మీదుగా బహు మతులు అందించారు. ఈ టోర్నమెంటులో 34 టీమ్‌లు పాల్గొనగా, నరేష్ వారియర్స్ మొదటి బహుమతి గా రూ. 30వేలు, లోకేష్ లెజెండ్స్ రెండవ బహుమతిగా రూ.20 వేలు, మోడ్రన్ కాలనీ వారు తృతీయ బహుమతిగా రూ. 10వేలు గెలుచుకున్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ ఎంపీపీ వెంకటేష్, డీకేపల్లె మాజీ సర్పంచ్ మణి తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దపంజాణి మండల సమావేశం

పెద్దపంజాణి, ఫిబ్రవరి5: పెద్దపంజాణి మండల సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు హాజరవుతారన్నారు.

టీడీపీతోనే పేదలకు సంక్షేమ పథకాలు

పుంగనూరు, ఫిబ్రవరి5: తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందేవని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ఎన్ఎస్‌పేట గంగమ్మవీధి, మఠంవీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి టీడీపీ మ్యానిఫెస్టో ముద్రించిన కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పాలక వర్గం ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వాని బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీకాంత్, సీవీరెడ్డి, పోలీసుగిరి, సుబ్రహ్మణ్యంరాజు, సుహేల్‌బాషా, దేశాధి ప్రకాశ్, మాధవరెడ్డి, డీకే శ్రీనివాసులు, మురాధి దినేశ్, సుబ్బన్న, మోహన్‌నాయుడు, సద్దాం హుస్సేన్, రామయ్య, ప్రసాద్‌స్వామి, శమిపతి, కృష్ణానాయక్, కిరణ్, రాజు, ప్రసాద్, చంద్ర, జనసేనా నాయకులు చిన్నారాయల్, విరూపాక్షి, నరేశ్‌రాయల్, చైతన్యరాయల్, పాముల హరి, బాలాజీనాయక్, హరినాయక్ పాల్గొన్నారు.



చిరువ్యాపారికి టీడీపీ పథకాలను వివరిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

ప్రలోభాల పర్వం వైసీపీదే : టీడీపీ



మాట్లాడుతున్న మండల టీడీపీ నేతలు

శాంతిపురం, ఫిబ్రవరి5 : రాష్ట్రవ్యాప్తంగా అన్నివర్గాలను ప్రలోభాలకు గురిచేసిన ఘనత వైసీపీకే దక్కిందని మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మాజీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, నాయకులు చంద్రశేఖర్, ఆర్ఎస్ మణి అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం వేధించడంతో సర్పంచులు టీడీపీలోకి స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం కాజేసి సర్పంచులను ఇబ్బందులకు గురి చేయడంతో వారు డ్రైనేజీలు, వీధి దీపాలు వేయలేక నానాతంటాలు పడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మఠం పంచాయతీ సర్పంచ్ మురళి, ఎంపీటీసీ చంద్ర ప్రభుత్వంపై విసిగి చెంది స్వచ్ఛందగా టీడీపీలోకి వచ్చారని వివరించారు. టీడీపీ ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నారని చెబుతున్న వైసీపీ నేతలు ఈ అంశంపై కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా అని టీడీపీ నేతలు సవాల్ విసిరారు. వైసీపీలోకి వెళ్లి తిరిగి టీడీపీలోకి వచ్చిన గడ్డూరు రమేష్ మాట్లాడుతూ తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి పార్టీలో చేర్చుకుని తరువాత నెట్టేట ముంచింది నిజం కాదా అని ఎమ్మెల్సీ భరత్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కేశవులు, నేతలు గోపాల్, నారాయణరెడ్డి, రాజేంద్ర, రవి, బాలకృష్ణ, మంజునాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, బాలు, రమేష్, జయపాల్, రవికుమార్, శివకుమార్, ఉయ్యాల జయరామిరెడ్డి, సుగునమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం

హౌస్ అరెస్టుపై మండిపడ్డ సర్పంచులు



విలేకర్లతో మాట్లాడుతున్న సర్పంచులు

శాంతిపురం, ఫిబ్రవరి 5: వైసీపీ ప్రభుత్వ పాలనలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిందని కుప్పం నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు విజయరామిరెడ్డి అన్నారు. సోమవారం మండల సచివాలయం వద్ద టీడీపీ సర్పంచులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. చలో విజయవాడ కార్యక్రమానికి సర్పంచులు వెళ్లకుండా హౌస్ అరెస్టులు చేయడంపై మండిపడ్డారు. సర్పంచులకు ఈ ప్రభుత్వం వేధింపులు తప్ప మరేది మిగల్చలేదన్నారు. వైసీపీ మద్దతు సర్పంచులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో స్వయంగా వెళ్లి చూస్తే తెలుస్తుందన్నారు. ప్రజలను, ప్రజాప్రతినిధులను ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపాలన్నారు. కార్యక్రమంలో నడింపల్లె సర్పంచ్ బాలకృష్ణ, సోన్నేగానిపల్లె సర్పంచ్ మంజునాథ్‌రెడ్డి, టీడీపీ నేతలు రాజేంద్ర, రవి, రాజారెడ్డి, సింగిరి శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేత

రామకుప్పం, ఫిబ్రవరి 5: వీర్నమల పంచాయతీ కుళ్ళగానూరుకు చెందిన వైసీపీ నేత భాస్కర్ సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అగ్నిప్రమాదానికి గురైన టమోటా కట్టెలు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి5: టమోటా పంటకు అవసరమైన కట్టెలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు రూ. 60వేలు విలువ కలిగిన కట్టెలు కాలి బుడిదైనట్లు అగ్నిమాక అధికారి సుబ్బరాజు తెలిపారు. సోమవారం బాలగురయ్యగారిపల్లె సమీపంలో రైతు దొరబాబు టమోటా పంటకు అవసరమైన కట్టెలను నిల్వ చేసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సమీప రైతులు సమాచారం ఇవ్వగా చేరుకుని మంటలను అదుపు చేసేలోపే కాలిపోయినట్లు ఆయన తెలిపారు.

ఘర్షణ కేసులో ఇరువర్గాలపై కేసు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి5: ఘర్షణ కేసులో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రెడ్డెప్ప తెలిపారు. పట్టణంలోని తూర్పు మొగసాలకు చెందిన వెంకటప్ప ఇంటి వద్ద ప్రహరీ నిర్మిస్తుండగా పక్కనే నివాసం ఉన్న చంద్రప్ప, మంజుల, గిరిజమ్మ, కిషోర్‌లు ప్రహరీ కట్టరాదని అడ్డుకున్నారు. ఇరువర్గాల వారు ఘర్షణ పడి కట్టెలతో కొట్టుకుని గాయపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి



పుంగనూరు, ఫిబ్రవరి5: స్థానిక కోనేటి సమీపంలో వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక అలంరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అర్చకులు స్వామి వారిని ప్రత్యేక అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనులు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు ఉపవాసాలతో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

రామకుప్పంలోకి ప్రవేశించిన మదపుటేనుగు

రామకుప్పం, ఫిబ్రవరి 5: గుడపల్లెలో ఒకరిపై, శాంతిపురంలో కారుపై దాడి చేసిన మదపుటేనుగు సోమవారం తెల్లవారుజామున రామకుప్పం మండలం ముద్దనపల్లె అడవిలోకి ప్రవేశించింది. సమీప పంటపొలాలను తొక్కుకుంటూ అది సమీప అడవిలోకి ప్రవేశించిందని స్థానిక రైతులు తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు కూడా అది ముద్దనపల్లె అటవీ బీట్‌లోనే ఉన్నట్టు ఫారెస్టర్ బాబుప్రసాద్ తెలిపారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

కాశీవిశ్వేశ్వరుడికి రుద్రాభిషేకం



రామకుప్పం, ఫిబ్రవరి 5: పట్టణంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. పురోహితులు హరినాథ్, కృష్ణమూర్తిలు రుద్ర, చమక మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి, అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేసి విశేష అలంకరణలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి, స్వామి వారికి అర్చనలు చేయించారు.

టీడీపీ నేత కుమారుడి మృతి పట్ల చంద్రబాబు సంతాపం

కుప్పం, ఫిబ్రవరి 5: కుప్పం మండలం కొటాలూరుకు చెందిన టీడీపీ నేత కుమారుడు సెల్వరాజ్ సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సెల్వరాజ్ మృతి బాధాకరమని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రబాబు పంపిన సంతాప సందేశంలో కోరారు.

కాంగ్రెస్‌పార్టీతోనే స్వపరిపాలన సాధ్యం

పుంగనూరు, ఫిబ్రవరి5: కాంగ్రెస్ పార్టీతోనే స్వపరిపాలన సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీదేవి, నాయక్, శ్రీనివాసులు, నాసిర్‌బాషా, పవన్ కుమార్, ఈశ్వర్, ఆసిఫ్‌బాషా, షాహిదా, నసీమా, కాజీద్‌అలీ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలి



పుంగనూరులో రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి5: ప్రజావ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాదులు డిమాండ్ చేశారు. సోమవారం కోర్టు సమీపంలోని మినీ బైపాస్‌రోడ్డుపై రిలే నిరహార దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసే వరకు ఆందోళన విరమించబోమని హెచ్చరించారు. న్యాయవాదుల రిలే దీక్షకు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు అమలు చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు నవీన్‌కుమార్, ప్రసాద్, గాయిత్రి, శ్రీకాంత్, కిషోర్, సందీప్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాలకు అండగా ఉండేది టీడీపీనే..

రామకుప్పం, ఫిబ్రవరి 5: అట్టడుగు వర్గాలకు ఎప్పుడూ అండగా ఉండేది టీడీపీనేనని ఆ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు తెలిపారు. సోమవారం రామకుప్పం మండలం బల్ల, ఉన్సిగానిపల్లెల్లో నిర్వహించిన గ్రామ వికాస సమావేశాల్లో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ రిజర్వేషన్లు తగ్గించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మళ్ళించి వారికి తీరని ద్రోహం చేపిందన్నారు. అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే, గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగాలంటే అది టీడీపీకే సాధ్యమన్నారు ఆయా సమావేశాల్లో మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, నేతలు రామ్మూర్తి, రామకృష్ణప్ప, నాగభూషణం, జయశంకర్, మనోహర్, గజేంద్ర, కృష్ణారెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి, మహేంద్రనాయుడు, రామలింగారెడ్డి, హనుమంతు, శ్రీనివాసులు, ఎర్రప్ప, శంకర్, మణేష్, షణ్ముగం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు లక్ష మెజారిటీ తథ్యం

కుప్పం, ఫిబ్రవరి 5: టీడీపీ అధినేత చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజిరిటీ తథ్యమని కుప్పం టీడీపీ ఇన్‌చార్జ్ పీ.ఎస్.మునిరత్నం అన్నారు. సోమవారం కుప్పం మండలం పీబీనత్తం ధర్మరాజుల ఆలయంలో వన్యకుల క్షత్రియ, తెలుగు యువత నాయకులతో కలసి ఆయన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. యువతకు కంకణధారణ చేపట్టి ప్రమాణం చేసి ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రచారంలో పాల్గొంటామని ప్రతినబూనారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, వన్యకుల క్షత్రియ యువత అధ్యక్షుడు సతీష్ టీడీపీ నేతలు రవి, శ్రీనివాసులు, రామచంద్ర, మురళీ, బాలు, గిరి, సురేష్, రాజా తదితరులు ఉన్నారు.

గవర్నర్ ప్రసంగమంతా అసత్యాలే: కంచెర్ల

కుప్పం, ఫిబ్రవరి 5: అసత్యాలను పుస్తకరూపంలో సీఎం జగన్‌రెడ్డి ముద్రించి.. గవర్నర్‌తో చదివించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 99 శాతం హామీలను అమలు చేశామని చెబుతున్న ఈ ప్రభుత్వం మద్య నిషేధంపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. నిషేధం అటుంచి రాబోయే 25 ఏళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పుతేలేదా అని నిలదీశారు. నాడు-నేడు, అమ్మఒడి పేరుతో గవర్నర్ చేత చెప్పించినవన్నీ అబద్ధాలేనన్నారు. జీవో 117 తీసుకువచ్చి పాఠశాలలకు విలీనం చేసి ఎంతోమంది పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేశారన్నారు. చంద్రబాబు 87 శాతం పూర్తి చేసిన హంద్రీ-నీవా కాలువ పనులను గడచిన ఐదేళ్లలో పూర్తిచేయలేక కుప్పానికి నీరిస్తామని ఎకరం కూడా తడపలేకపోయారని ఎద్దేవా చేశారు. కాలువ నిర్మాణం పేరిట కమీషన్ల కోసం పనులు చేపట్టి చంద్రబాబు తన నియోజక వర్గానికి వస్తున్నారంటే అనంతపురానికి వెళ్లాల్సిన జలాలను కుప్పానికి తరలించే ప్రయత్నంచేసి విఫలమయ్యారన్నారు. జీతాలు పెంచాలని కోరిన అంగన్వాడీలను వేధించారన్నారు. సిద్ధం.. సిద్ధం.. అంటూ ప్రజల సొమ్ముతో భారీ హోర్డింగులు పెట్టుకున్న సీఎం.. ఎన్నికల తర్వాత రాష్ట్రం నుంచి వెళ్లిపోవడానికి సిద్ధమంటూ ఎద్దేవా చేశారు.

15న వేలం పాటలు

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 5: గిరింపేట దుర్గాంబ ఆలయంలో మార్చి ఒకటినుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు అమ్మవారి కానుకలు సేకరించుకునే హక్కుకై ఈనెల 15న ఆలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో మునిశేఖర్ తెలిపారు. హెచ్చు పాటదారుడికి అమ్మవారి కానుకలను సేకరించుకునే హక్కును కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

కుప్పం తహసీల్దార్‌గా హరికుమార్

కుప్పం, ఫిబ్రవరి 5: కుప్పం తహసీల్దార్‌గా ఎ.హరికుమార్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పార్వతమ్మ బదిలీపై కర్నూలు వెళ్ళడంతో ఆమె స్థానంలో హరికుమార్ కర్నూల్ జిల్లా నుంచి వచ్చారు.

పలమనేరుకు రంగనాయకులు

గంగవరం, ఫిబ్రవరి5: పలమనేరు తహసీల్దార్‌గా రంగనాయకులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటివరకు విధుల్లో ఉన్న కుప్పస్వామికి పదోన్నతి కల్పిస్తూ పలమనేరు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేసి సత్యసాయి జిల్లాకు చెందిన రంగనాయకులును నియమిస్తూ ఉన్నతాధికారులు జారీ చేశారు.

పెద్దపంజాణి తహసీల్దారుగా నాగేంద్ర

పెద్దపంజాణి, ఫిబ్రవరి 5: పెద్దపంజాణి తహసీల్దారుగా నాగేంద్ర సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దారు లోకేశ్వరరావు గంగవరం బదిలీ అయ్యారు. ముదిగుబ్బలో పనిచేస్తున్న తహసీల్దారు నాగేంద్ర బదిలీపై ఒక్కడికి వచ్చారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

పులిచెర్ల తహసీల్దార్‌గా వసంతలత

కల్లూరు, ఫిబ్రవరి 5: పులిచెర్ల తహసీల్దార్‌గా వసంతలత బాధ్యతలు చేపట్టారు. ఈమె అనంతపురం డ్వామా కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్ చిట్టిబాబుకు సన్మానం

వి.కోట, ఫిబ్రవరి 5: వి.కోట తహసీల్దార్‌గా పనిచేసి అనంతపురం జిల్లాకు బదిలీపై వెళుతున్న చిట్టిబాబును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సోమవారం కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చిన సురేష్‌బాబు తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

రొంపిచెర్ల తహసీల్దార్‌గా షేక్‌మొహిద్దీన్

రొంపిచెర్ల,ఫిబ్రవరి5: రొంపిచెర్ల తహసీల్దార్‌గా షేక్ మొహిద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అమరనాథ్ కడప జిల్లాకు బదిలీకాగా నంద్యాల జిల్లా సిరివెల్ల తహసీల్దార్‌గా పని చేస్తున్న షేక్ మొహిద్దీన్ రొంపిచెర్లకు వచ్చారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు నిరంతరం ఉంటాయన్నారు.

పుంగనూరు తహసీల్దార్‌గా సుబ్రహ్మణ్యంరెడ్డి బాధ్యతల స్వీకరణ

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి5: పుంగనూరు తహసీల్దార్‌గా సుబ్రహ్మణ్యంరెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ సీతారామ్ అనంతపురం జిల్లాకు బదిలీ కావడంతో అక్కడ నుంచి బదిలీపై పుంగనూరు వచ్చినట్లు ఆయన తెలిపారు.

హిందూ సంప్రదాయాలపై అవగాహన

పెద్దపంజాణి,ఫిబ్రవరి5: భద్రాచలం గ్రామంలోని కోదండరామాలయంలో సోమవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయాలు, పద్ధతులపై భక్తులకు అవగాహన కల్పించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సంస్థ నిర్వాహకులు కృష్ణమూర్తి అన్నారు. కార్యక్రమంలో భక్తులు సుబ్రమణ్యం, హరిశంకర్, బయ్యారెడ్డి, వెంకటప్ప పాల్గొన్నారు.

అర్హులకు కొత్త పింఛన్ల పంపిణీ

సోమల, ఫిబ్రవరి 5: అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు. సోమవారం కందూరు పంచాయతీలో కొత్త మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. నెల్లిమంద పంచాయతీలో జడ్పీటీసీ కుసుమ, నడింపల్లె పంచాయతీలో వైస్ఎంపీపీ ప్రభాకర్ పంపిణీ చేశారు.

ఇంటింటా కుష్ఠువ్యాధి సర్వే

సోమల, ఫిబ్రవరి5: మండలంలోని గంగిరెడ్డిపల్లె, గురికానివారిపల్లె, ఎర్రనాగులపల్లెల్లో సోమవారం వైద్య సిబ్బందితో కలసి డీపీఎంవో దేవదాస్ ఇంటింటా సర్వే జరిపారు. కుష్ఠువ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో అమరనాథ్, గీత, మునిలక్ష్మి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ పురస్కారాలు



కుప్పం, ఫిబ్రవరి 5: కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ సేవలకు ప్రపంచస్థాయి లయన్స్ క్లబ్ వారు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించారు. ఆదివారం బెంగళూరులో జరిగిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సమావేశంలో కుప్పం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మహేష్ పురస్కారాన్ని అందు కున్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ రామరాజ్, వైస్ డిస్ట్రిక్ గవర్నర్ చంద్రారెడ్డి, అశ్వర్థనారాయణ, మాజీ గవర్నర్లు రామచంద్రన్, వినూతాప్రకాష్, పరేష్‌సేథ్ ఉన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడికి గాయాలు

గుడుపల్లె, ఫిబ్రవరి5: రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఓ యువకుడు గాయాలపాలయ్యాడు. కుప్పం మండలం రాజీవ్ కాలనీకి చెందిన రాజేష్(24) నిత్యం కుప్పం నుంచి బెంగళూరుకు ఉద్యోగ నిమిత్తం రైలులో వెళ్తాడు. సోమవారం సాయంత్రం కూడా యధావిధిగా కుప్పం నుంచి రైలులో ప్రయాణిస్తుండగా గుడుపల్లె రైల్వే గేటు సమీపంలో రైలు నుంచి రాజేష్ జారిపడడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో రాజేష్‌ను కుప్పం ఆసుపత్రికి తరలించారు.

కౌండిన్య నదీకాలువలో మృతదేహం

గంగవరం, ఫిబ్రవరి 5: పలమనేరు సమీపంలోని ఏటిగడ్డ ఇండ్లు వద్ద కౌండిన్య నదీకాలువలో మృతదేహం కనిపించడంతో పశువుల కాపరులు పోలీసులకు సమాచారం అందించారు. పలమనేరు పోలీసులు చేరుకొని నీటిలో తేలాడుతున్న మృతదేహాన్ని గడ్డుకు తీసుకురాగా గుర్తుపట్టలేని విధంగా ఉంది. మృతుడి వయసు సుమారు 40-50ఏళ్ల మధ్య వయసు ఉంటుందని, ఆకుపచ్చ కలర్ షర్ట్, బ్లూకలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే సీఐ9440796733, ఎస్ఐ 9440796734 నెంబర్లకు కాల్ చేసి సహకరించాలని కోరారు.

ఆట వస్తువుల వితరణ

గంగవరం, ఫిబ్రవరి5 :కొలమాసనపల్లె పాఠశాల విద్యార్థులకు పలమనేరుకు చెందిన శ్రీపురం సీతారామయ్య, రత్నబయోటిక్ అధినేత గంగిరెడ్డిలు సోమవారం ఆటవస్తువులు, పుస్తకాలను విరాళంగా అందించారు. పిల్లలకు క్రీడాపోటీలు నిర్వహించి మెమెంటోలు అందించారు. దాతలను హెచ్ఎం వెంకటప్ప, జ్ఞానజ్యోతి, మీన, వసుమతి, త్రిలోక్‌చంద్ దుశ్శాలువాతో సత్కరించారు.

కొండ మల్లీశ్వరుడికి పాలాభిషేకం

వెదురుకుప్పం, ఫిబ్రవరి 5: డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో కొలువై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.



రా.. కదలిరా సభకు తరలిరండి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 5: గంగాధరనెల్లూరు మండలం రామానాయుడుపల్లెలో మంగళవారం టీడీపీ అధినేత చంద్రబాబు తలపెట్టిన రా... కదలిరా సభకు మండలంలోని పార్టీ అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్ కోరారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు అందరూ తమతమ వాహనాల్లో పార్టీ కార్యాలయానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు జయచంద్ర నాయుడు, ధరణీ నాయుడు, కమల్‌నాథ రెడ్డి, లోకనాథం నాయుడు, ఎన్‌పీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరులో...

పెనుమూరు, ఫిబ్రవరి 5: గంగాధరనెల్లూరు మండలం రామానాయుడుపల్లె వద్ద మంగళవారం నిర్వహించే రా... కదలిరా కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొనే సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, ప్రధానకార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు పెనుమూరు నుంచి 25 బస్సులు, 30 కార్లు బయలు దేరుతాయని, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.


బంగారుపాళ్యంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌పీ జయప్రకాష్

9న వరసిద్ధుడి ఆలయంలో తై అమావాస్య వేడుకలు


ఐరాల(కాణిపాకం), ఫిబ్రవరి 5: స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఈ నెల 9వ తేదీన తైఅమావాస్య వేడుకలు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు తెలిపారు. ఉదయం స్వామికి అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. సాయంత్రం సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడికి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 7న స్వామి హుండీలోని కానుకలను లెక్కించనున్నట్లు తెలిపారు.

పేదలకు అన్నదానం

పూతలపట్టు, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్‌లో సోమవారం పాటూరు పంచాయతీ చౌడేపల్లి గ్రామానికి చెందిన హేమాద్రి నాయుడు భోజన వితరణ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు బొమ్మన శ్రీధర్, ఇన్‌చార్జి డాక్టర్ మురళీమోహన్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నేత యువరాజులు నాయుడు, నేతలు దొరబాబు చౌదరి, గంగారపు గోపి, కాంతారావు, చంద్రమౌళి, ఇంద్రసేన నాయుడు, రెడ్డప్ప నాయుడు, వీరభద్రయ్య, బాలకృష్ణమ నాయుడు, గణపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

15న వేలం పాటలు

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 5: గిరింపేట దుర్గాంబ ఆలయంలో మార్చి ఒకటినుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు అమ్మవారి కానుకలు సేకరించుకునే హక్కుకై ఈనెల 15న ఆలయంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో మునిశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ హెచ్చు పాటదారుడికి అమ్మవారి కానుకలను సేకరించుకునే హక్కును కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల పాటదారులు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.





వైభవంగా అంకాల పరమేశ్వరి ఆలయ కుంభాభిషేకం

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 5: స్థానిక గుర్రప్ప నాయుడు వీధిలోని అంకాల పరమేశ్వరి ఆలయ నాలగవ మహా కుంభాభిషేక పూజలు సోమవారం వైభవంగా నిర్వహించారు. అమ్మ వారికి శాంతి హోమం, శంఖాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బి.కె. కుమార్, కె.ఎం. కుమార్, ఎం.ఆర్. వేలుస్వామి, ముత్తు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జీడీనెల్లూరుకు 'రా.. కదలిరా'

- టీడీపీ శ్రేణులు, ప్రజలకు నాయకుల పిలుపు.. ఏర్పాట్ల పరిశీలనకు తరలివస్తున్న జిల్లా నేతలు
- రెండుసార్లు సీఎం హోదాలో, మూడోసారి మాజీ సీఎం హోదాలో విచ్చేస్తున్న చంద్రబాబు

గంగాధరనెల్లూరు, ఫిబ్రవరి 5: గంగాధరనెల్లూరు పంచాయతీ రామానాయుడుపల్లె (చిత్తూరు - పుత్తూరు ప్రధానరహదారి పక్కన) వద్ద మంగళవారం జరగనున్న రా.. కదలిరా బహిరంగసభకు టీడీపీ అధినేత చంద్రబాబు హాజరుకానున్న విషయం తెలిసిందే. గంగాధరనెల్లూరు మండలంలో గతంలో ఎప్పుడు కూడా సుమారు 10ఎకరాలకు పైగా ప్రజలతో సమావేశం జరిగిన దాఖలాలు లేవు. గత 20 ఏళ్లకు ముందు సీఎం హోదాలో చంద్రబాబు గంగాధరనెల్లూరు మండలం నెల్లేపల్లె హైస్కూల్ వద్ద జరిగిన జన్మభూమి గ్రామసభకు విచ్చేశారు. గంగాధరనెల్లూరు హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం హోదాలో ఆయన బహిరంగసభకు హాజరయ్యారు. ఈరెండుచోట్ల ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే బహిరంగసభల్లో చంద్రబాబు పాల్గొన్నారు. రామానాయుడుపల్లెలో 10 ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన రా.. కదలిరా బహిరంగసభలో మాజీ సీఎం హోదాలో చంద్రబాబు మూడవసారి గంగాధరనెల్లూరు మండలానికి మంగళవారం హాజరుకానున్నారు. అందులో భాగంగా ప్రధానంగా స్టేజిని, స్టేజి ముందర వీవీపీ గ్యాలరీని, బహిరంగసభ చుట్టూ ఏర్పాటుచేసిన టీడీపీ బెలూన్లు, ఫ్లెక్సీలు, సిద్ధమైన హెలిప్యాడ్‌ను పరిశీలించడానికి వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ నేతలు, ప్రజలు సోమవారం తరలివచ్చారు. సోమవారం రాత్రి పలువురు నేతలు పాసుల కోసం సభావేదిక వద్ద ఎవరికి తారసపడిన పెద్దనేతలు వారి స్థాయిని బట్టి పాసులు సేకరించుకునే పనిలో తలమునకలై కనిపించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మాజీ మంత్రులు అమరనాథరెడ్డి, నిమ్మల క్రిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ థామస్, నేతలు సురేంద్రకుమార్, శ్రీధర్‌వర్మ, చిట్టిబాబు నాయుడు, రవిప్రకాష్, చిన్నస్వామి, ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, దేవపల్లి ధనంజయనాయుడు, శ్రీధర్‌యాదవ్, వై.వి.రాజేశ్వరి, వెంకటేష్, తలారి రెడ్డెప్ప, కార్జాల అరుణ, కామసాని కోదండరెడ్డి, దేవసుందరం, కేతినేని లోకేష్ నాయుడు, గురజాల జగన్‌మోహన్ నాయుడు, నియాజ్‌అలీ, టీడీపీ మండలాధ్యక్షులు స్వామిదాస్, జయశంకర్ నాయుడు, చెంగ్రాయయాదవ్, రుద్రయ్య నాయుడు, లోకనాధరెడ్డి, జనసేన నేత పొన్నా యుగందర్ తదితరులు పాల్గొన్నారు.



రా ... కదలిరా బహిరంగ సభలో ఏర్పాటు చేసిన గ్యాలరీ

9న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్వో రాజశేఖర్ తదితరులు

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తుకోసం నులి పురుగులను నివారిద్దామని డీఆర్వో ఎన్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం డీఆర్వో చాంబర్‌లో వైద్యాధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 9న నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్వహించాలన్నారు. నులి పురుగు నివారణ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీఈవో విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, డీఆర్డీఏ పీడీ తులసీ, డీపీవో లక్ష్మి, డీఎంహెచ్‌వో ప్రభావతి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సుదర్శన్, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

వాహనాల డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 5: ఆల్ ఆంధ్రా డ్రైవర్స్, క్లీనర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి డ్రైవర్ కార్మికులను ఆదుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీప్రసన్న కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ భవన్‌లో ఆల్ ఆంధ్రా డ్రైవర్స్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెంచుబాబు, ఉపాధ్యక్షుడిగా ఖాదర్ బాషా, కార్యదర్శులుగా వెంకటేష్, సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లపై దాడులను అరికట్టాలని కోరారు. అనంతరం డ్రైవర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.



వాహనాల డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన బీసీ నాయకుడు లక్ష్మీప్రసన్నకుమార్

ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి: జేసీ

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: జిల్లాలో పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీ శ్రీనివాసులు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డీటీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాంకేతికపరమైన సమస్యలు ఉంటే సబ్‌రిజిస్ట్రార్లకు తెలిపి, ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు. జిల్లాకు ఇంతవరకు 3,08,544 ఆరోగ్యశ్రీ కార్డులు రాగా, ఇప్పటివరకు 2,09,585 కార్డుల పంపిణీ జరిగిందన్నారు. పూర్తయిన కులగణన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల మధ్య దూరం, రూట్ వివరాలు, మెడికల్ క్యాంపుల ఏర్పాటు అందించాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 1200 ఓట్లకు పైగా పోలింగ్ కేంద్రాలు ఉంటే అక్కడ పోలింగ్ 50 శాతం వెబ్‌కాస్టింగ్ ద్వారా జరిపేలా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో రాజశేఖర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సుదర్శన్, డీపీవో లక్ష్మి, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారాల్లోనూ జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5: జగనన్న కాలనీల్లోని ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆదివారాల్లోనూ జరపాలని ప్రభుత్వం ఆదేశించినట్లు రిజిస్ట్రార్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈనెల 4వ తేదీతో పాటు, సెలవు దినాలైన 10, 11, 18 తేదీల్లో కూడా రిజిస్ట్రేషన్లు చేపట్టేందుకు గ్రామ, వార్డు సచివాలయాలకు అనుమతి వచ్చిందన్నారు. సచివాలయ ఉద్యోగులకు రిజిస్ట్రేషన్ సమయంలో సహకరించేందుకు గాను ఆదివారాల్లో కూడా జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్‌రిజిస్ట్రార్లు అందుబాటులో ఉంటారన్నారు.

భక్తి పూర్వకంగా గాయత్రి మంత్రార్చన



గాయత్రి మంత్రార్చన చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 5: రానున్న పబ్లిక్ పరీక్షల సందర్భంగా నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సోమవారం గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో సామూహిక గాయత్రి మంత్రార్చన చేశారు. విద్యార్థులచే సత్యసాయి బాలవికాస్ గురువులు, సేవాసమితి నిర్వాహకులు సత్యసాయిబాబాకు పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో సామూహిక భజనలు నిర్వహించి, అన్నదానం చేశారు. సత్యసాయి నగర కన్వీనర్, గురువులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సెబ్ ఏఎస్పీ సుబ్బరాజు



సెబ్ ఏఎస్పీ సుబ్బరాజుకు స్వాగతం పలుకుతున్న అధికారులు, ఉద్యోగులు

చిత్తూరు, ఫిబ్రవరి 5: సెబ్ ఏఎస్పీగా సుబ్బరాజు సోమవా రం మిట్టూరు లోని ఎక్సైజ్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించా రు. 1989వ బ్యాచ్‌లో ఎస్ఐగా పోలీసుశాఖ లో చేరి పలుచోట్ల పనిచేసిన అనంతరం 2001లో సీఐగా పదోన్నతి పొంది శ్రీకాకుళం జిల్లాలో ఏడేళ్లు పనిచేశారు. 2010లో డీఎస్పీగా విజయనగరం, సీఐడీ, ఎస్బీ, ఇంటెలిజెన్స్, విశాఖపట్నంలో ఏసీబీ, పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో విధులు నిర్వహించారు. 2020లో ఏఎస్పీగా పదోన్నతి పొంది ఏలూరు జిల్లా ఏఎస్పీగా, భీమవరంలో పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా ఏఎస్పీగా బదిలీపై వచ్చారు. ఆయనకు శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు.

వరసిద్ధుడి సేవలో మోహన్‌బాబు



ఐరాల(కాణిపాకం), ఫిబ్రవరి 5: మాజీ రాజ్యసభ సభ్యుడు మంచుమోహన్ బాబు సోమవారం కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఆయన్ను ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆయన్ను వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కోదండపాణి,ఆలయ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

బర్త్‌డేకి విషెస్ తెలిపితే వైసీపీలో చేరినట్లా...?

● టీడీపీ చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీటర్

గుడిపాల, ఫిబ్రవరి 5: వైసీపీ నాయకులకు బర్త్‌డే విషెస్, అది కూడా రెండేళ్ల క్రితం తెలిపితే... ఇప్పుడు దానిని సోషల్ మీడియాలో వైసీపీ నాయకులు వైరల్ చేయడం సబబు కాదని టీడీపీ చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీటర్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన తమ్ముడు వైసీపీ నాయకులకు రెండేళ్ల క్రితం జన్మదిన శుభాకాంక్షలు తెలిపితే, దానిని ఆసరాగా చేసుకొని వైసీపీలో ఉన్నారని ప్రచారం చేయడం దౌర్భాగ్యమన్నారు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి మా కుటుంబమంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామనీ, ఉంటామనీ... ఆయన చెప్పారు. దుష్ప్రచారాలు నమ్మవద్దని, మేము ఎప్పుడూ టీడీపీలోనే ఉంటామని స్పష్టం చేశారు.

వైభవంగా దేశమ్మ ఆలయ కుంభాభిషేకం



దేశమ్మ దేవతకు సారె తీసుకు వస్తున్న మంత్రి రోజా

నగరి, ఫిబ్రవరి5: నగరి టీఆర్‌కండ్రిగలోని నేత్ర దాత దేశమ్మ ఆలయ పునర్నిర్మాణ కుంభాభిషేకం సోమవారం వైభవంగా జరిగింది. మంత్రి రోజా వేద పండితులకు సారె, చీర అందించారు. ఆలయంలో సాయంత్రం 5గంటలకు గోపూజతో ప్రారంభమై మహాగణపతి పూజ, ప్రతిష్ఠా విశేష మహాసంస్పర్శ, పుణ్యాహవచనం, మాతృకా పూజనమ్ కార్యక్రమాలు నిర్వహించారు. కంటి చూపు తగ్గినవారు అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకుని ఆలయంలో తీర్థాన్ని కంటిలో వేసుకుంటే చూపు వస్తుందన్న నమ్మకాన్ని భక్తులు నేటికీ నమ్ముతూ తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి విశేషం. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వేణుబాబు, కౌన్సిలర్లు దయానిధి, ఇంద్రారెడ్డి, నాయకులు మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నెల్లిమంద వద్ద జంట ఏనుగుల సంచారం



సోమల, ఫిబ్రవరి 5: సోమల మండలం నెల్లిమంద సమీప పొలాల వద్ద ఆదివారం రాత్రి జంట ఏనుగులు సంచరించడంతో ప్రజలు భయాందోళన చెందారు. నెల్లిమంద పసలకుంట పరిధిలోని పీఎం. చంద్రశేఖర్ నాయుడు మామిడి తోటలో సంచరించి డ్రిప్ పరికరాలు, మామిడి కొమ్మలు విరిశాయి. బాషాసాహెబ్, బషీర్‌కు చెందిన వరి పొలాల్లో తిరగాడి తొక్కివేశాయి. శనివారం తమ్మినాయనపల్లె నుంచి అన్నమయ్య జిల్లా బాలేపల్లె వైపు వెళ్లిన జంట ఏనుగులు మళ్లీ దారి మళ్లి నెల్లిమంద వైపు రావడంతో రైతులు భయపడుతున్నారు. పలువురు రైతులు టమోటా, వరి నాట్లు వేసి పొలాల వద్ద అడవిపందుల కోసం రాత్రి జాగరణలు చేస్తున్నారు.

అగ్నిప్రమాదానికి గురైన టమోటా కట్టెలు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి5: టమోటా పంటకు అవసరమైన కట్టెలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు రూ. 60వేలు విలువ కలిగిన కట్టెలు కాలి బుడిదైనట్లు అగ్నిమాక అధికారి సుబ్బరాజు తెలిపారు. సోమవారం బాలగురయ్యగారిపల్లె సమీపంలో రైతు దొరబాబు టమోటా పంటకు అవసరమైన కట్టెలను నిల్వ చేసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సమీప రైతులు సమాచారం ఇవ్వగా చేరుకుని మంటలను అదుపు చేసేలోపే కాలిపోయినట్లు ఆయన తెలిపారు.

రామకుప్పంలోకి ప్రవేశించిన మదపుటేనుగు

రామకుప్పం, ఫిబ్రవరి 5: గుడపల్లెలో ఒకరిపై, శాంతిపురంలో కారుపై దాడి చేసిన మదపుటేనుగు సోమవారం తెల్లవారుజామున రామకుప్పం మండలం ముద్దనపల్లె అడవిలోకి ప్రవేశించింది. సమీప పంటపొలాలను తొక్కుకుంటూ అది సమీప అడవిలోకి ప్రవేశించిందని స్థానిక రైతులు తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు కూడా అది ముద్దనపల్లె అటవీ బీట్‌లోనే ఉన్నట్టు ఫారెస్టర్ బాబుప్రసాద్ తెలిపారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

కౌండిన్య నదీకాలువలో మృతదేహం

గంగవరం, ఫిబ్రవరి 5: పలమనేరు సమీపంలోని ఏటిగడ్డ ఇండ్లు వద్ద కౌండిన్య నదీకాలువలో మృతదేహం కనిపించడంతో పశువుల కాపరులు పోలీసులకు సమాచారం అందించారు. పలమనేరు పోలీసులు చేరుకొని నీటిలో తేలాడుతున్న మృతదేహాన్ని గడ్డకు తీసుకురాగా గుర్తుపట్టలేని విధంగా ఉంది. మృతుడి వయసు సుమారు 40-50ఏళ్ల మధ్య వయసు ఉంటుం దని, ఆకుపచ్చ కలర్ షర్ట్, బ్లూకలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే సీఐ9440796733, ఎస్ఐ 9440796734 నెంబర్లకు కాల్ చేసి సహకరించాలని కోరారు.

గంగాధరనెల్లూరు సీఐగా శంకర్



గంగాధరనెల్లూరు, ఫిబ్రవరి 5: గంగాధరనెల్లూరు పోలీస్‌స్టేషన్‌కు కొత్త సీఐగా గానల మారుతి శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు కర్నూలు జిల్లాలో పనిచేస్తూ బదిలీపై గంగాధర నెల్లూరు వచ్చారు. గంగాధరనెల్లూరు పోలీస్టేషన్‌లో ఇప్పటి వరకు ఎస్ఐ స్థాయి అధికారే బాధ్యతలు నిర్వహించేవారు. కాగా ఇటీవల చిత్తూరు జిల్లాలో గంగాధరనెల్లూరు, పూతలపట్టు, గంగవరం పోలీస్‌స్టేషన్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలుగా అప్‌గ్రేడ్ చేసిన విషయం తెలిసిందే.

చిత్తూరు తహసీల్దార్‌గా శ్రీనివాసరెడ్డి

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 5: చిత్తూరు తహసీల్దార్‌గా శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడున్న తహసీల్దార్ మురళీమోహన్ నంద్యాలకు బదిలీపై వెళ్లారు. కడప జిల్లా కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి చిత్తూరుకు బదిలీపై వచ్చారు. ఆయన్ను డీటీలు కిరణ్, ధనంజయలు, ఆర్ఐ సంతోష్, సిబ్బంది భార్గవ్, జీవా తదితరులు సత్కరించారు.

నూతన తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

విజయపురం, ఫిబ్రవరి 5: విజయపురం తహసీల్దార్‌గా మల్లికార్జునరావు సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీరించారు. ఆయన గతంలో కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. విజయపురంలో పని చేస్తున్న తహసీల్దార్ వెంకట్రాయలు చిత్తూరు కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. కాగా సోమవారం మల్లికార్జునరావును, వెంకట్రాయలును రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు అశోక్, రూపాలక్ష్మి, సర్వేయర్ శేఖర్, వీఆర్వోలు, నాయకులు గోపీనాథ్, చెంచువరప్రసాద్, నారపరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐరాల తహసీల్దార్‌గా శ్రీనివాసులు

ఐరాల, ఫిబ్రవరి 5: ఐరాల మండల తహసీల్దార్‌గా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లా గడివేములలో పని చేస్తు ఇక్కడికి బదిలీ అయ్యారు. అలాగే ఐరాలలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న సుశీల చిత్తూరు కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

కార్వేటినగరం తహసీల్దార్‌గా పుష్పకుమారి

కార్వేటినగరం, ఫిబ్రవరి 5: కార్వేటినగరం మండల నూతన తహసీల్దార్‌గా పుష్పకుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా నుంచి ఆమె ఇక్కడకు బదిలీపై వచ్చారు.

నింద్ర తహసీల్దార్‌గా నాగమణి

నింద్ర, ఫిబ్రవరి 5: నింద్ర మండల తహసీల్దార్‌గా నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా పాణ్యం మండలం తహసీల్దార్ పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆమెను రెవిన్యూ సిబ్బంది సన్మానించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న భగవతి కడప జిల్లాకు బదిలీ అయ్యారు.

పెనుమూరు తహసీల్దారుగా సుభద్ర

పెనుమూరు, ఫిబ్రవరి 5: పెనుమూరు నూతన తహసీల్దారుగా సుభద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా బనగానపల్లి నుంచి బదిలీపై పెనుమూరుకు వచ్చారు.

పాలసముద్రం తహసీల్దార్‌గా సుబ్బులక్ష్మమ్మ

పాలసముద్రం, ఫిబ్రవరి 5: పాలసముద్రం నూతన తహసీల్దార్‌గా సోమవారం సుబ్బలక్ష్మమ్మ బాధ్యతలు స్వీకరించారు. సత్యసాయి జిల్లా ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న సుబ్బులక్ష్మమ్మను ఇక్కడ తహసీల్దార్‌గా నియమించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ బాబు కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లారు. కొత్త తహసీల్దార్‌కు ఎంపీపీ శ్యామల, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శివప్రకాష్ రాజు, డీటీ మధుబాబు, వీఆర్వోలు స్వాగతం పలికి, శాలువ కప్పి సన్మానించారు.

వెదురుకుప్పం తహసీల్దార్‌గా శివయ్య

వెదురుకుప్పం, ఫిబ్రవరి 5: వెదురుకుప్పం తహసీల్దార్‌గా జి.శివయ్య సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగలో ఉప తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న లక్ష్మీనారాయణ అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

గుడిపాల, ఫిబ్రవరి 5: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయనున్నట్లు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో గట్రాళ్ళమిట్ట పంచాయతీలో అర్హులైనవారికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ సాయి, వీఆర్వో పవన్, సర్పంచ్ గుణవతి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రుయాలో కార్డియో థొరాసిక్ సేవలు



డాక్టర్ కళ్యాణి రమకు స్వాగతం పలుకుతున్న సూపరింటెండెంట్ రవిప్రభు

తిరుపతి సిటీ, ఫిబ్రవరి 5: తిరుపతిలోని బుధవారం నుంచి కార్డియో థొరాసిక్ ఓపీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్డియో థొరాసిక్ విభాగాధిపతిగా డాక్టర్ కళ్యాణి రమ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె విజయవాడలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. కొన్నేళ్లుగా కార్డియో థొరాసిక్ సేవలు అందుబాటులో లేక రోగులు ఎంతగానో ఇబ్బంది పడేవారు. ఇకపై ఓపీ నంబర్ 20వ గదిలో బుధ, శనివారాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని సూపరింటెండెంట్ రవిప్రభు తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో రష్యన్లు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 5: శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సోమవారం రష్యాకు చెందిన 30మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలోని రూ.750 రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితుల నుంచి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయంలోని ఊంజల సేవ మండపం వద్ద శివనామస్మరణ చేశారు. ఆలయ శిల్ప సౌందర్యం విదేశీ భక్తులను ఆకట్టుకుంది.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య ఏదీ?

● వైసీపీ వచ్చాక 'బాస్' పథకం రద్దు

● సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

● 'స్పందన'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



బాధితుల నుంచి అర్జీని స్వీకరిస్తున్న కలెక్టర్ షన్మోహన్, జేసీ శ్రీనివాసులు

చిత్తూరు, ఫిబ్రవరి 5: కలెక్టరేట్‌లో సోమవారం 'స్పందన' కార్యక్రమం జరిగింది. బాధితుల నుంచి కలెక్టర్ షన్మోహన్, జేసీ శ్రీనివాసులు వినతిపత్రాలను స్వీకరించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల్లో కొన్ని..

గత ప్రభుత్వం తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బాస్)ను ప్రభుత్వం రద్దు చేయడంతో వందలాది మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కార్పొరేట్ విద్యకు దూరమయ్యారని మాలమహానాడు ఐక్యవేదిక జిల్లా జాయింట్ సెక్రటరీ ధనరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు పిల్లలు, వారి తల్లిదండ్రులతో కలిసి సోమవారం స్పందనలో కలెక్టర్ షన్మోహన్‌కు ఫిర్యాదు చేశారు. 35 ఏళ్లుగా అమల్లో ఉన్న బాస్ స్కీమ్‌ను వైసీపీ అధికారంలోకి వచ్చాక 2021లో రద్దు చేసిందన్నారు. కొంతమంది తల్లిదండ్రులు కోర్టుకు వెళ్లడంతో 2023లో సుప్రీంకోర్టు బాస్ స్కీమ్‌ను కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందన్నారు. 'ప్రభుత్వం ఫీజులను విడుదల చేస్తే పాఠశాలల యాజమాన్యాలు తీసుకోవాలని, అంత వరకు పిల్లల్ని ఫీజుల కోసం ఒత్తిడి చేయకూడదని కోర్టు ఆదేశాలిచ్చింది. అయితే పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వం జీవో ఇస్తే ఊరికే చదివించాలా? ఫీజులు కడితే పాఠశాలలకు పంపించండి. లేదంటే ఆపేయండని చెబుతున్నారు. పేద, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తగు ఆదేశాలు ఇవ్వాలని' వారు కోరారు.

పీఎం విశ్వకర్మ యోజన అమలేదీ?



పీఎం విశ్వకర్మ యోజన అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధాకర్, నేతలు షణ్ముగం, ఆనంద్ కోరారు. చేతివృత్తుల వారి నైపుణ్యతను మరింత మెరుగుపరచడానికి, ఆర్థికంగా పైకి ఎదగడానికి దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ ఈ పథకాన్ని ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

నా భూమిని సర్వేచేసి దారి చూపండి



కోర్టు తీర్పు ప్రకారం నా భూమిని సర్వే చేసి.. దారి చూపించాలని యాదమరి మండలం కాశిరాళ్లకు చెందిన సరోజమ్మ కోరారు. ఈ విషయంలో సచివాలయ సర్వేయర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో పాటు సమస్యను జటిలం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటి జాగా ఆక్రమణకు యత్నం



'గతంలో ప్రభుత్వం నాకు ఇచ్చిన మూడు సెంట్లలో కొంత వరకు నిర్మాణాన్ని చేపట్టా. మిగతా స్థలాన్ని పక్కనే ఉన్న వ్యక్తి అధికారపార్టీ బలంతో లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాడు. దీనిపై విచారించి చర్యలు తీసుకోండి' అని కార్వేటినగరం మండలం ఆర్‌కే పేట వీధికి చెందిన మోహన్ కోరారు.

రాజకీయాలు చేస్తున్న కార్యదర్శి

ఉద్యోగ బాధ్యతలు పక్కనపెట్టి.. రాజకీయాలు చేస్తున్న బంగారుపాళ్యం-2 కార్యదర్శి అవంతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థులు కలెక్టర్ షన్మోహన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఆమె తండ్రి, భర్త పంచాయతీ కార్యాలయాన్ని పార్టీ కార్యాలయంగా మార్చారని ఆరోపించారు. అవినీతి అక్రమాలతో పాటు అధికారపార్టీకి తొత్తుగా ఉన్న ఆమెపై విచారణ జరపాలన్నారు.

కబ్జా భూములను విడిపించండి



కలెక్టరేట్‌కు వచ్చిన గుడిపాలకు చెందిన యానాదులు

'గుడిపాల మండలం నారగల్లులో 30 ఎకరాల యానాదుల భూములను అధికారపార్టీకి చెందిన నేతలు లాక్కొని మామిడి మొక్కలు నాటారు. కొన్నేళ్లుగా అనుభవంలో ఉన్న భూమిని లాక్కోవడంతో వీళ్లంతా రోడ్డున పడ్డారు. చిత్తూరు మండలం గాజులపల్లెలో యానాదులకు సంబంధించిన శ్మశాన భూమినీ ఆక్రమించారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కబ్జా అయిన భూములు విడిపించాలి' అని యానాది సంఘం నేత రాము, యానాదులు కోరారు.

కలెక్టరేట్‌లో స్పందనకు 218 అర్జీలు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో జిల్లా నలుమూలల నుంచి 218 మంది హాజరై కలెక్టర్ షన్మోహన్, జేసీ శ్రీనివాసులుకు వినతిపత్రాలను అందించారు. బాధితుల సమస్యలను విన్న వారు పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వారి దృష్టికి వచ్చిన అర్జీల వివరాలు.. రెవెన్యూశాఖకు 167, పోలీసుశాఖకు 7, హౌసింగ్‌కు 4, రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితర వాటికి 10 అర్జీలతో పాటు మిగిలిన శాఖలకు 30 అర్జీలు అందాయి.

పోలీసు స్పందనకు 20 వినతులు



బాధితురాలితో మాట్లాడుతున్న ఏఎస్పీ అరీఫుల్లా

పోలీసు ఏఆర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఏఎస్పీ అరీఫుల్లా, డీటీసీ డీఎస్పీ శ్రావణ్‌కుమార్ బాధితుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. 20 మంది హాజరై వినతిపత్రాలను అందించారు. వీటిలో భూతగాదాల కింద 7, దారి తగాదాలు 4, డబ్బు తగాదాలు 3, కుటుంబ తగాదాలు 3, వేధింపులు 2, ఇంటి తగాదాల కింద ఒకటి చొప్పున ఉన్నాయి.



చిన్నారుల మృతికి కారణమైన పచ్చిపాల ఓబన్న చెరువు

చెరువులో మునిగి ముగ్గురు చిన్నారుల మృతి



పునీత్, కన్నయ్య, తేజేశ్వర్ మృతదేహాలు

పాకాల, ఫిబ్రవరి 5: ప్రమాదవశాత్తూ చెరువులో మునిగి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి జిల్లా పాకాల మండలం దామలచెరువు పంచాయతీ ఊటువంక గ్రామానికి చెందిన రామకృష్ణ, విజయలక్ష్మి దంపతుల కుమారులు పునీత్ (11), కన్నయ్య (9).. శేఖర్, జ్యోతి దంపతుల కుమారుడు తేజేశ్వర్ (9) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్నారు. సోమవారం సాయంత్రం పాఠశాల ముగిశాక ఇంటికి వచ్చారు. స్కూల్ బ్యాగులు ఇళ్ల వద్ద పెట్టేసి, గ్రామ సమీపంలోని పచ్చిపాల ఓబన్న చెరువు వద్దకెళ్లి ఆడుకుంటున్నారు. ప్రమాదవశాత్తూ తేజేశ్వర్ చెరువులో పడిపోయాడు. పునీత్, కన్నయ్యలు గమనించి తేజేశ్వర్‌ని రక్షించడానికి ప్రయత్నించి, వీరూ నీటిలో మునిగిపోయారు. గ్రామస్థులకు తెలిసి వారొచ్చి వెలికి తీసేలోపే ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. కూలీ పనులకు వెళ్లి తిరిగొచ్చిన తల్లిదండ్రులకు విషయం తెలియడంతో వారు గుండెలు పగిలేలా రోదించారు. ఈ దుర్ఘటనతో గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. పాకాల సీఐ రాజగోపాల్ ప్రమాదస్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతను సన్మార్గంలో నడిపించాలి

- ప్రతి గ్రామంలో ఆలయాలు నిర్మించాలి
- చివరి రోజు ధార్మిక సదస్సులో పీఠాధిపతులు

తిరుమల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లలకు భగవంతుడిపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఊరిలోనూ వారానికి ఒకసారి ప్రవచనాలు, ప్రార్థన గురించి తెలిపాలని ఉడిపి మఠాధిపతి వేదవర్ధన పేర్కొన్నారు. అదే సమయంలో యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలన్నారు. తిరుమల ఆస్థానమండపంలో మూడు రోజుల పాటు జరిగిన ధార్మిక సదస్సు సోమవారం ముగిసింది. చివరి రోజు పలువురు స్వామిజీలు అనుగ్రహభాషణం చేశారు. శ్రీరంగంలోని పౌండరికపురం ఆశ్రమానికి చెందిన పరవకొట్టై చిన్న ఆండవన్ శ్రీనివాస గోపాల మహాదేశికన్ మాట్లాడుతూ ధర్మప్రచారంలో భాగంగా టీటీడీ పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు నైతిక పోటీలు నిర్వహించి, మన సంప్రదాయాలను కొనసాగించాలన్నారు. వేదాలను దేశమంతా ప్రచారం చేయాలన్నారు. వారణాశిలోని బ్రహ్మానంద మఠాధిపతి సదాశివ మాట్లాడుతూ.. సంస్కృత సుభాషితాలు, విష్ణుసహస్రనామ పారాయణం ప్రత్యేకంగా బోధించాలన్నారు. రాఘవేంద్ర మఠాధిపతి సువిద్యేంద్ర తీర్థ మాట్లాడుతూ టీటీడీ వేదపరిరక్షణ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వేద పరిరక్షణే ధర్మపరిరక్షణ అన్నారు. గోసంరక్షణ ఆవశ్యకత చాలా ఉందన్నారు. ప్రతిగ్రామంలో దేవాలయాలు నిర్మించాలన్నారు. సంస్కృత భాష అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.36 కోట్లు

తిరుమల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.36 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ ఆదివారం లెక్కించి సోమవారం ఉదయం ప్రకటించింది. ఇక, ఆదివారం 70,679 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 21,717 మంది తలనీలాలు సమర్పించారు.

వినతులను సత్వరమే పరిష్కరించండి



బాధితులతో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ

చిత్తూరు, ఫిబ్రవరి 5: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయ ఆవరణలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు కమిషనర్‌కు వినతిపత్రాలను అందించారు. ఇంజనీరింగ్ విభాగానికి 03, టౌన్‌ప్లానింగ్‌కు 02, మెప్మాకు 01, ప్రజారోగ్యానికి 01 చొ ప్పున మొత్తం 07 అర్జీలు అందాయి. కార్యక్రమంలో సహా య కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్‌వో లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రసంగమంతా అసత్యాలే: కంచర్ల

కుప్పం, ఫిబ్రవరి 5: అసత్యాలను పుస్తకరూపంలో సీఎం జగన్‌రెడ్డి ముద్రించి.. గవర్నర్‌తో చదివించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 99 శాతం హామీలను అమలు చేశామని చెబుతున్న ఈ ప్రభుత్వం మద్య నిషేధంపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. నిషేధం అటుంచి రాబోయే 25 ఏళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పుతేలేదా అని నిలదీశారు. నాడు-నేడు, అమ్మఒడి పేరుతో గవర్నర్ చేత చెప్పించినవన్నీ అబద్ధాలేనన్నారు. జీవో 117 తీసుకువచ్చి పాఠశాలలకు విలీనం చేసి ఎంతోమంది పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేశారన్నారు. చంద్రబాబు 87 శాతం పూర్తి చేసిన హంద్రీ-నీవా కాలువ పనులను గడచిన ఐదేళ్లలో పూర్తిచేయలేక కుప్పానికి నీరిస్తామని ఎకరం కూడా తడపలేకపోయారని ఎద్దేవా చేశారు. కాలువ నిర్మాణం పేరిట కమీషన్ల కోసం పనులు చేపట్టి చంద్రబాబు తన నియోజక వర్గానికి వస్తున్నారంటే అనంతపురానికి వెళ్లాల్సిన జలాలను కుప్పానికి తరలించే ప్రయత్నం చేసి విఫలమయ్యారన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలకు అన్యాయం చేయలేదా జగన్‌రెడ్డి అన్ని ప్రశ్నించారు. జీతాలు పెంచాలని కోరిన అంగన్వాడీలను వేధించారన్నారు. సిద్ధం.. సిద్ధం.. అంటూ ప్రజల సొమ్ముతో భారీ హోర్డింగులు పెట్టుకున్న సీఎం.. ఎన్నికల తర్వాత రాష్ట్రం నుంచి వెళ్లిపోవడానికి ఆయన సిద్ధమంటూ ఎద్దేవా చేశారు.

రూ.5.83 కోట్ల సిగరెట్ల పట్టివేత

- ఒకరిని అరెస్ట్ చేసిన తిరుపతి సీజీఎస్టీ అధికారులు



స్వాధీనం చేసుకున్న సిగరెట్ ప్యాకెట్లు

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 5: అక్రమంగా రవాణా చేస్తున్న కోట్లాది రూపాయల విలువజేసే సిగరెట్లను తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ అధికారులు పట్టుకున్నారు. ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సెంట్రల్ జీఎస్టీ తిరుపతి కమిషనరేట్ పరిధిలోని అనంతపురంలో ఈనెల ఒకటో తేదీన అక్రమంగా ఓ లారీలో రవాణా చేస్తున్న రూ.5.83 కోట్ల విలువైన సిగరెట్ల లోడును అనంతపురం డివిజన్ సెంట్రల్ జీఎస్టీ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. 187 కార్టూన్లలో ప్యాక్‌చేసిన 56,10,100 గోల్డ్‌స్టెప్, ప్యారిస్ సిగరెట్ స్టిక్స్ పట్టుబడిన సరుకులో ఉన్నాయి. తదుపరి దర్యాప్తును తిరుపతి సీజీఎస్టీ అధికారులు ప్రారంభించారు. పాట్నాకు చెందిన పొగాకు ఉత్పత్తుల సంస్థ గోల్డ్‌స్టెప్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ బిగేంద్రకుమార్‌సింగ్ అగ్గిపెట్టెల రవాణకు అనుమతులు తీసుకుని, వీటికి బదులుగా ఎటువంటి పన్నులూ చెల్లించకుండా సిగరెట్లను పెద్దఎత్తున ఆంధ్రప్రదేశ్‌కు రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. సోమవారం పాట్నాకు వెళ్లిన తిరుపతి సీజీఎస్టీ అధికారులు బిగేంద్రకుమార్‌సింగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. అక్రమ రవాణా చేస్తున్నట్టు అంగీకరించారని కమిషనర్ వెల్లడించారు.